# మా నమ్మకం నువ్వే జగనన్న..

**- గూడూరులో ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ఇంటింటి ప్రచారం**

**గూడూరు,ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** గూడూరు నగర పంచాయతీలోని 12 వార్డులో ఆదివారం మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమాన్ని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు గూడూరు వైసీపీ నాయకులతో కలిసి ఇంటికి తిరిగి వెళ్లి ఇళ్ళకు జగనన్న స్టిక్కర్స్‌ను అంటించారు. అంతే గాక గత నాల్గేళ్లుగా వైకాపా ప్రభుత్వ హయంలో సాధించిన అభివృద్ధి కార్యక్రమాలను, పేద ప్రజలకు అందిస్తున్నా సంక్షేమ పథకాల గురించి ఆయన ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా అమలు కాని పథకాలు ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలు అమలుకావడం ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్లు అస్లాం,లక్ష్మన్న, సచివాలయ కన్వీనర్ ఎల్.వెంకటేశ్వర్లు,వైకాపా పట్టణ కన్వీనర్ ఆబేలు,కౌన్సిలర్లు ఖలీల్‌భాష, దస్తగిరి,మద్దిలేటి,నందకిశోర్,టీచర్‌కిశోర్,విజయుడు,మునగాల సర్పంచ్ రామాంజి నేయులు, వైకాపా నాయకులు దండుశ్రీను, అబీబ్,పాములశివ,గౌండలాలు తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు | నంద్యాల

# వార్త

10 ఏప్రిల్ , 2023 | సోమవారం | పేజీలు 4

## ఏసుక్రీస్తు ఆశీస్సులు ప్రజలపై ఉండాలి..

**కర్నూలు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఏసుక్రీస్తు ఆశీస్సులు కర్నూలు ప్రజలపై ఎప్పటికీ ఉండాలని తాను ప్రార్థించినట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి టీజీ భరత్ అన్నారు. ఈస్టర్ పండుగను పురస్కరించుకొని ఆయన నగరంలోని పలు చర్చిలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయన మాట్లాడుతూ తోటి వారిని గౌరవించాలని ఎదుటివారిలో మంచిని గ్రహించాలన్నారు. బైబిల్ ను ఫాలో అయితే ఎన్నో మంచి విషయాలు తెలుసుకోవచ్చు అన్నారు. కర్నూలు ప్రజలందరూ సంతోషంగా ఉండాలని తాను ప్రార్థన చేసినట్లు టీజీ భరత్ చెప్పారు. యేసు పుట్టిన ప్రాంతమైన బెత్లెహేము వెళ్లాలన్న ఆశ ఉన్నవారిని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రత్యేక స్కీమ్ పెట్టి ఆ పవిత్ర ప్రాంతానికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని మరోసారి టిజి భరత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గున్న మార్క్, మన్సూర్ ఆలీఖాన్, ప్రసాదరావు, రాజ్ కుమార్, యేసు, శివ, సురేంద్ర, మధు, ఈశ్వర్, పెంచలయ్య, గణేష్, సముద్రాల శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.



మౌన మేలనోయి సిద్ధార్థ.. ఇరువురి మధ్య గెలుపులేని సమరం. వెక్కిరిస్తున్న అసంతృప్తి రాజకీయ సుడిగాలి. నియోజకవర్గానికి దూరంగా ఉంటున్న ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి. అయినా జగన్ సార్ చెప్పిన పని చేయడమే నా కోరిక, కష్టమొచ్చినా.. నష్టం వచ్చినా.. ముందుకు అడుగుల వేయాలి కానీ వెనుకడుగు వేయను. మేము ఉన్నామని ధైర్యం చెప్పిన కార్యకర్తల కోసం చనిపోయే చివరి నిమిషం వరకు పనిచేస్తా.. పదవుల కోసం పనిచేయను, అని సిద్ధార్థ అంటున్నా మరి ప్రభుత్వ కార్యక్రమాలకు సిద్ధార్థ వర్గం ఎందుకు దూరంగా ఉంటుంది? తెలుగుదేశం పార్టీ టికెట్ ఆశిస్తున్న వారు ఎమ్మెల్యే తోగరు ఆర్థర్ వెంట తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని సిద్ధార్థవర్గం ఆరోపణ. గ్రామీణస్థాయిలో జరగాల్సిన పనులు జరగడం లేదని, ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఉందని సిద్ధార్థవర్గం నర్మగర్భంగా సహచరులతో అంటున్నా స్థానిక టీడీపీ నాయకత్వం వ్యాపారాలకు పరిమితమైందని విమర్శిస్తున్నా మరి సిద్ధార్థ ఏ మేరకు అందుబాటులో ఉన్నాడనేది మిలియన్ డాలర్ల ప్రశ్న?

• వివరాలు 2లో

- నియోజకవర్గానికి దూరంగా.. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి
- మౌన మేలనోయి సిద్ధార్థ....
- ఇరువురు మధ్య గెలుపు లేని సమరం
- చనిపోయ్యే చివరి నిమిషం వరకు పనిచేస్తా..
- టీడీపీ టికెట్ ఆశించేవారు ఎమ్మెల్యే వెంట
- ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా సిద్ధార్థ వర్గం



# వెక్కిరిస్తున్న అసంతృప్తి..

# రాజకీయ సుడిగాలి..!

**మిడుతూరు, ప్రభాతవార్త :**

## బాధ్యతలు స్వీకరించనున్న.. నూతన కలెక్టర్

**: జెసి మౌర్య బుధవారం విధుల్లో చేరే అవకాశం**

**: మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ్ త్వరలో రిలీవ్**

**కర్నూలు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ సృజన సోమ వారం బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని రెవెన్యూ వర్గాలు తెలియజేశాయి. జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య బుధవారం విధుల్లో చేరే అవకాశం ఉందన్నారు. ఇక మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భార్గవ్ తేజ ఇంకా విధుల నుంచి రిలీఫ్ కాలేదు. ఆయన సోమవారం విధుల నుంచి రిలీవ్ అయ్యే అవకాశం ఉంది. కర్నూలు జిల్లా కలెక్టర్గా పని చేసిన కోటేశ్వర రావు, జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భార్గవ్ తేజ బదిలీ అయిన విషయం తెలిసింది. ఇందులో కర్నూలు జిల్లాకు కలెక్టర్ వచ్చిన సృజన సోమవారం బాధ్యతలు చేపట్టనున్నారు. ఆ మేరకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేశారు. జాయింట్ కలెక్టర్ మౌర్య బుధవారం విధుల్లో చేరే అవకాశం ఉందని సమాచారం. ఏది ఏమైనా ఒకేసారిగా జిల్లా ఉన్నతాధికారులు బదిలీ కావడంతో జిల్లా పరిపాలన వ్యవస్థ ఎక్కడికక్కడ ఆగిపోయింది. కర్నూలు జిల్లా ఎస్పీగా నియమించబడిన కిషోర్ కుమార్ బుధవారం లేదా శుక్రవారం చార్జి తీసుకునే అవకాశం ఉంది.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు





**కర్నూలు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఆదివారం తెల్లవారు జామున నుంచి ఈస్టర్ వేడుకలు కనుల పండుగా ప్రారంభమయ్యాయి. గుడ్ ఫ్రైడే రోజు శిలువపై అవుసులు బాసిన యేసు ప్రభువు సమాధి కాబడి తిరిగి మూడవ రోజున పునరుద్ధానుడై లేస్తాడు. దాన్నే ఈస్టర్ గా నిర్వహించారు. నగరంలో సి క్యాంప్ ప్రార్థనమందిరంలో స్థానిక సంఘ కాపరి రెవ.గంటా కరుణాసాగర్ సంఘ ప్రెసిడెంట్ ఆగిపోగు భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా డా.రెవ.ఆర్.పి సజీవన్ భక్తులను ఉద్దేశించి క్రీస్తు సందేశాన్ని ప్రసంగిస్తూ, దేశ వ్యాప్తంగా ప్రజలు ఆదివారం నాడు ఈస్టర్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. మానవాళి కోసం శిలువలో ప్రాణత్యాగం చేసిన యేసుక్రీస్తు చనిపోయిన మూడో రోజు సమాధి నుండి సజీవంగా తిరిగిలేచాడని బైబిల్ చెపుతోంది. క్రీస్తు పుట్టిన రోజయిన క్రిస్మస్ తరువాత అంతటి ప్రాముఖ్యత ఈస్టర్ పండుగకు ఉంది. ఈస్టర్ పండుగకు ముందు 40 రోజుల పాటు క్రైస్తవులు ఉపవాసం ఆచరించడం వందలాది ఏళ్లుగా ఆచారంగా వస్తోంది. ఆ ఉపవాసాలు కూడా ఈస్టర్ పర్వదినం రోజు ముగుస్తాయి.అన్నారు ఈ నలభై రోజులు తాము ఉపవాసం ఉండి పొదుపు చేసిన ఆహార పదార్థాలు, నగదును పేదలకు ఈస్టర్ పర్వదినం నాడు భక్తిపూర్వకంగా క్రైస్తవులు దానమిస్తారు. పండుగను పురస్కరించుకుని జిల్లా లోని అన్ని చర్చిలను అందంగా తీర్చిదిద్దారు. ఈస్టర్ పండగ పురస్కరించుకొని యేసు క్రీస్తు సొంత రక్షకనుగా అంగీకరించి బాప్తీస్మం తీసుకున్న వారికి స్థానిక సంఘ కాపరి రెవ.గంటా కరుణాసాగర్ గారు సంఘ ప్రెసిడెంట్ సంఘ పెద్దలు సర్టిఫికెట్స్ బైబిలు అందించారు ఈ కార్యక్రమానికి సంఘ పెద్దలు స్త్రీల సమాజం భక్తులు ఎంతోమంది హాజరయ్యారు

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ఉపముఖ్యమంత్రి కొట్టు

**శ్రీశైలంప్రాజేక్టు, ఏప్రిల్09, ప్రబాతవార్త :** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను ఆదివారంనాడు ఏపి ఉపముఖ్యమంత్రి,దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సతిసమేతంగా శ్రీశైలంకు చేరుకున్నారు. ఆలయ దర్శనార్థం చేరుకున్న వారికి రాజగోపురం వద్ద ఈఓ ఎస్.లవన్న,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం రత్నగర్భగణపతిస్వామి వారిని దర్శించుకున్నారు.తదుపరి శ్రీస్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదశీర్వాచనాలు వల్లించి తీర్థప్రసాదాలను అందజేసారు. తదుపరి ఈఓ లవన్న శేషవస్త్రలతో సత్కరించి లడ్డూప్రసాదాలను అందజేసారు.



## భక్తుల సందడితో శ్రీశైలక్షేత్రం

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్09,ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగక్షేత్రమైన శ్రీశైల మహ పుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తుల రద్దిని తలపించాయి. శ్రీగిరి క్షేత్రమంత జన సంధోహంతో నిండుకుంది.కాగా భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తు తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు.కాగా మల్లన్న దర్శనాబాగ్యం కోరకు భక్తుల సంఖ్యా పెరగడంతో అలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి.ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందుల తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు.అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది.కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.



## మురుగునీరు పోయే మార్గం చూపండి సారో...!

**: తాళం వేసితిని... గొళ్లెం మరిచితిని అన్న రీతిగా కాల్వ నిర్మాణం**

**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** మురుగు కాల్వ నిర్మించి ఆ మురుగునీరు ప్రధాన కాల్వలో కలిసేవిధంగా కాల్వ నిర్మాణం చేపట్టకపోవడాన్ని బట్టి చూస్తే తాళం వేసితిని... గొళ్లెం మరిచితిని అన్న చందంగా ఉంది. వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణం 33వ వార్డు జ్ఞానాపురంలోని నేషనల్ ఐటీఐ కళాశాల సమీపంలోని వీధిలో ఈ దృశ్యం కనపడుతుంది. జ్ఞానాపురం కాలనీలో మురుగునీరు వెళ్లేందుకు గతంలో మురుగుకాల్వను నిర్మించారు. కాని ఆమురుగునీరు ప్రధాన కాల్వలో కలిసే విధంగా కాల్వ నిర్మాణం చేపట్టలేదు. కొంతవరకు మాత్రమే కాల్వ నిర్మాణం చేపట్టి అక్కడికి వదిలేశారు. ఎగువ నుండి దిగువకు మురుగునీరు రావడంతో మురుగునీరు ఇళ్ల ముందు కాల్వలోనే నిలిచి కాల్వ నిండగానే రోడ్డుపై ప్రవహిస్తుంది. దీంతో ఆ ప్రాంతమంతా దుర్గంధభరిత వాసన వస్తుంది. మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు అధికం కావడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. కాల్వలో మురుగునీరు నిల్వ ఉండడాన్ని మునిస్పల్ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిరోజు చూస్తూ కూడా చూసీ చూడనట్లుగా వెలుతున్నారు. ఈవిషయాన్ని మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు కౌన్సిలరు దృష్టికి వార్డు ప్రజలు ఎన్నిసార్లు తీసుకెళ్లినా సమస్యకు పరిష్కారం లభించలేదు. సమస్యను వార్డు ప్రజలు కౌన్సిలరు దృష్టికి తీసుకొస్తే చూద్దాం...చేద్దాం అంటూ సమాధానం ఇస్తున్నారు. ఎన్నికల సమయంలో సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే క్షణాల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన నాయకులు గెలవగానే సమస్యను గాలికొదిలేస్తున్నారు. ఇక మునిస్పల్ అధికారులైతే వారి తిప్పలేవో వారే పడుతారులే ధోరణిలో వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా మురుగునీరు వెళ్లేవిధంగా కాల్వ నిర్మాణం చేపట్టండి సారో అంటూ వార్డు ప్రజలు కోరుతున్నారు.



## మిషన్ వాత్సల్య పథకం జిల్లాలో ఊసేలేదు..!

- అధికారులు వాట్సాప్‌లకే పరిమితమైన వైనం
- ఈనెల 15 ఆఖరు తేది... ఇక మిగిలింది ఆరురోజులే



కేంద్ర ప్రాయోజిత పథకమైన మిషన్ వాత్సల్య పథకం జిల్లాలో ఎక్కడా ప్రాపగండ కనపడడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈనెల 15వ తేదిలోగా ఈపథకానికి దరఖాస్తు చేసుకోవాలి. అంగన్‌వాడీ సెంటర్ల పరిధిలో సర్వేలు నిర్వహించి సున్నా నుండి 18సంవత్సరాల వయస్సు గల అనాధ బాలలు, తల్లిదండ్రులు లేని పిల్లలు అర్హులు. ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న తల్లిదండ్రుల పిల్లలు అర్హులు. బాల న్యాయ (రక్షణ,ఆదరణ) చట్టం 2015 ప్రకారం సంరక్షణ అవసరమైన పిల్లలు అర్హులు. బాలకార్మికులు, బాల్యవివాహిత బాధిత బాలలు, హెచ్‌ఐవీ బాధిత బాధిత బాలలు, అంగవైకల్యం బాలలు, వీధి బాలలు, బాలయాచకులు, దోపిడికి గురైన బాలలు, ఈపథకానికి అర్హులు. వీరికి ప్రభుత్వం నెలకు రూ.4వేలు ఇస్తుంది.గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ ఆదాయం రూ.72వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.96వేలు మించి ఉండరాదు. పాఠశాలలకు వెళ్లే చిన్నారులు కూడా అర్హులే. తల్లి చనిపోయి తండ్రి వేరే వివాహం చేసుకుంటే అటువంటి పిల్లలకు ఈపథకం వర్తించదు. వీటికి జనన ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, తల్లిదండ్రుల ఆధార్‌కార్డు, మరణ ధృవీకరణపత్రం, రేషన్‌కార్డు, ఆదాయ, కుల ధృవీకరణపత్రం అవసరం. జిల్లాలో 29మండలాల్లో ఈపథకంపై ఎక్కడ కూడా ప్రచారం నిర్వహించిన దాఖలాలు కనపడడం లేదు. ఎంతోమంది అర్హులైన బాలబాలికలు ఉన్నప్పటికి వారికి విషయం తెలియక గోప్యంగా ఉంచుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



**నంద్యాల విద్య, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** పట్టణాలు, పల్లెల్లోని అంగన్‌వాడీ సెంటర్లల్లో ఈపథకం పట్ల వారికి అవగాహన లేకపోవడం విశేషం. ఈవిషయంపై శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతిని ప్రభాతవార్త వివరణ అడగగా పత్రికల వారికి తెలపాల్సిన అవసరం మాకు లేదంటూ మా అంగన్‌వాడీ,డిపార్టుమెంటు సిబ్బందికి వాట్సాప్‌లలో మెసెజ్‌లు పెట్టామని సోమవారం నాటికి సర్వే ప్రకారం ఎంతమంది అర్హులు ఉన్నారో చెప్పాలని ఆదేశించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోను, పట్టణ ప్రాంతాల్లోను అర్హులైన ఎంతోమంది బాలబాలికలకు ఈపథకం వర్తిస్తున్నప్పటికి వారిని సంరక్షిస్తున్న సంరక్షకులకు విషయం తెలియకపోవడం దారుణం. పత్రికలకు ఎవరు కూడా ఈ విషయంపై ఐసీడీఎస్ అధికారులు గాని, సిబ్బంది గాని వివరాలు తెలకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కనీసం ఇప్పటికైనా ఐసీడీఎస్ ఉన్నతాధికారులు పత్రికల ద్వారా ప్రజలకు తెలపాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు.



## భర్తను హత్యచేసిన భార్య..!

- సహకరించిన సమీప బంధువు
- పదినెలల అనంతరం కేసును ఛేధించిన పోలీసులు
- మాధవరంలో సంచలనం
- కటకటాల పాలైన నిందితులు

**మంత్రాలయం,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** మంత్రాలయం పోలీసులు సంచలన హత్యకేసును ఛేధించారు.భర్త పెట్టే చిత్రహింసలు తట్టుకోలేక భర్తను హత్య చేసిన భార్యను, సహకరించిన సమీప బంధువును పోలీసులు పట్టుకోవడంతో నిందితులు కటకటాలపాలయ్యారు. మంత్రాలయం సిఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన ఉప్పర నారాయణ(35),ఉప్పర వరలక్ష్మి అనే దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు.వీరు ఎక్కువగా వలస వెళ్ళి జీవనం చేసేవారు.అయితే వరలక్ష్మి గత 10 నెలల క్రితం తనభర్త కనిపించడం లేదంటూ మాధవరం పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.అప్పటి ఎస్ఐగా ఉన్న రాజాకుళ్ళాయప్ప కేసు నమోదు చేశారు.అప్పటినుండి పోలీసులు విచారణ చేపట్టారు.మంత్రాలయం సిఐ,మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు, మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్‌రాజులు ఈ కేసును ప్రతిష్టాత్మకంగాతీసుకొని విచారణ ప్రారంభించారు. అయితే మే 29,2022న కర్నూలు పట్టణంలోని రైల్వేపట్టాలపై గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు కర్నూలు రైల్వే పోలీసులు గుర్తించారు.సమాచారం అంతా సేకరించిన పోలీసులు వరలక్ష్మిని తమదైన స్టైల్‌లో విచారించగా అసలు విషయం బయటికి వచ్చినట్లు తెలిపారు.ఉప్పర వరలక్ష్మి తనభర్త పెట్టే చిత్రహింసలు తట్టుకోలేక సి.బెళగల్ మండలం,మారందొడ్డి గ్రామానికి చెందిన తమ సమీప బంధువైన కె.చిన్నగోవిందుతో అక్రమ సంబంధం పెట్టుకొని చిన్న గోవిందు సహాయంతో మే 27,2022వ తారీఖున నారాయణకు అతిగా మద్యం తాగించి,స్కూటర్‌పై కర్నూలు పట్టణంలోని రైల్వే పట్టాలపై పడుకోబెట్టి రైలు వచ్చే సమయానికి లేవకుండా ఉండేవిధంగా పట్టాలపై ఉంచారన్నారు.రాత్రి సమయంలో నారాయణపై రైలు వెళ్ళడంతో నారాయణ మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. వీరిద్దరితో పాటు నిందితులు వాడిన మొబైల్ ఫోన్‌లు నాలుగు,స్కూటర్‌ను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు స్పష్టం చేశారు.హత్యకేసు ఛేధించిన పోలీసులను ఎస్‌పి ,డిఎస్‌పిలు ప్రత్యేకంగా అభినందించినట్లు తెలియజేశారు.

# వెక్కిరిస్తున్న అసంతృప్తి రాజకీయ సుడిగాలి..

**(మొదటి పేజీ తరువాయి ) :** నందికొట్కూరు నియోజకవర్గానికి ఆరు మండలాలు అంటే నందికొట్కూరు, మిడుతూరు, పగిడాల, జూపాడుబంగ్లా, పాములపాడు, కొత్తపల్లి మండలాలు ఉన్నాయి. ఈ ఆరు మండలాలకు గానూ 77 మంది సర్పంచులు, 65 మంది ఎంపీటీసీలు, ఆరుగురు జెడ్పీటీసీలు, ఆరుగురు ఎంపీపీలు ఉన్నారు. అయితే నందికొట్కూరు మున్సిపల్ కౌన్సిలర్లు 29 మంది ఉన్నారు. కాగా సర్పంచుల్లో 28 సర్పంచులు ఎమ్మెల్యే తోగరు ఆర్థర్‌కు మద్దతుదారులు. ఏపీ క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి 39 మంది సర్పంచులు మద్దతుదారులు. తెలుగుదేశం పార్టీకి 9 మంది సర్పంచులు, బీజేపీకి ఒక సర్పంచ్ ఉన్ననరు. అదేవిధంగా 15 మంది ఎంపీటీసీలు ఎమ్మెల్యే మద్దతుదారులు కాగా, 42 మంది సిద్ధార్థకు చెందిన ఎంపీటీసీలు, టీడీపీకి ఐదు మంది, బీజేపీకి ఒక ఎంపీటీసీ కాగా, జూపాడుబంగ్లా మండలం తార్తూరు ఎంపీటీసీ రాజీనామా చేయగా, తాటిపాడు సర్పంచ్ మృతిచెందాడు. అదేవిధంగా ఎంపీపీలు ఐదు మంది సొద్దార్థ మద్దతుదారులు కాగా, ఒక ఎంపీపీ ఎమ్మెల్యే మద్దతుదారు, జెడ్పీటీసీలు ఆరు మందిలో సిద్ధార్థకు ఐదు మంది మద్దతుదారులు కాగా, ఒక ఎంపీపీ ఎమ్మెల్యేకు మద్దతుదారులు. అయితే ఈ ఎంపీపీ ఎమ్మెల్యేకు బంధువు. అలాగే నందికొట్కూరు మున్సిపల్ కౌన్సిలర్లలో 29 మందిలో నలుగురు ఎమ్మెల్యేకు మద్దతుదారులు కాగా, సిద్ధార్థకుఉ 24 మంది , టీడీపీకి ఒక కౌన్సిలర్ మద్దతుదారులు ఉన్నారు. అధికార పార్టీ వైకాపాకు నియోజకవర్గంలో భారీ మెజార్టీ ప్రజా ప్రతినిధులు ఉన్నా వెక్కిరిస్తున్న రాజకీయ అసంతృప్తి సుడిగాలి బలంగా తిరుగుతుంది. దీనిని కాదనే వారు, ఖఖండించేవారు ఎవరూ లేరు. ఎందుకంటే పిచ్చివాడి రాయి విసిరితే దెబ్బ తగలక మానదు. అలాగే ఎమ్మెల్యే ఆర్థర్, బైరెడ్డి సిద్ధార్థరెడ్డిల మధ్య వర్గ పోరు కాదనలేని నిజం. ఈ అసమ్మతి సెగ ఎలాంటిదంటే సముద్రం నిశ్శబ్ధంగా ఉందంటే తుఫాన్ రాబోతోందని సంకేతం. ఎందుకంటే ప్రస్తుతం సిద్ధార్థ అంతర్యం ఎవరూ అందుకోలేకపోవడమే. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడప కార్యక్రమానికి ఇంతవరకు సిద్ధార్థ ఒక్కసారి కూడా హాజరుకాలేదు. అదేవిధంగా సిద్ధార్థవర్గం కూడా ఆ కార్యక్రమానికి దూరంగా ఉంది. ప్రస్తుతం రాష్ట్రప్రరభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మరో కార్యక్రమం జగనన్నే మా భవిష్యత్. ఈ కార్యక్రమానికి కూడా సిద్ధార్థ, ఆయన వర్గం దూరంగా ఉంది. మరి సిద్ధార్థ, ఆయన వర్గం ఆంతర్యం ఏమిటి? ఎమ్మెల్యే ఆర్థర్ మాత్రం ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అయితే టీడీపీ టికెట్ ఆశించే వారిని వెంట పెట్టుకొని తిరుగుతున్నారని సిద్ధార్థ వర్గం ఆరోపిస్తుంది. మరి ఈ వర్గపోరు ఎన్నాళ్ళు,... నివురుగప్పిన నిప్పులాంటి అసంతృప్తి సెగ చల్లారేదప్పుడు. మరోవైపు అది వాపు, బలుపు తెలియదు. కానీ టీడీపీ శ్రేణులు ఉత్సాహంతో ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారు. తెలుగుదేశం పార్టీలోనే కాదు అధికార పార్టీ వైకాపాలో కూడా నందికొట్కూరు అసెంబ్లీ సీటు అభ్యర్థి ఎంపికతో రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే ఆర్థర్ టికెట్ పైనే అందరూ దృష్టి ఉంది. మొదటి నుంచి ఎమ్మెల్యే, సిద్ధార్థ వర్గం అంటూ వైరపక్షాల కన్నా స్వపక్షంలోనే వర్గ పోరు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయికి చేరింది. మరి రాబోయే రోజుల్లో వీరు ఒకరికొకరు సహకరించుకుంటారా అన్నది ఎండమావే. ముఖ్యంగా మా పనులు ఏమీ జరగడంలేదని అంతర్మాదనంలో ఉన్న సిద్ధార్థవర్గం గతంలో లాగా వైకాపాకు సహకరిస్తారనే మాటలు కూడా అక్కడక్కడ వినపడుతున్నాయి. అంతేగాకాకుండా మరో కీలకమైన విషయం ఏమంటే సిద్ధార్థవర్గంలోనే రెండువర్గాలు నువ్వా నేనా... ఢీ అంటూ ఢీ... అంటున్నాయి. వీరి పోరు వినే వారు ఎవరు? కొందరు ప్రజాప్రతినిధులు వైకాపా పార్టీ కోసం పనిచేస్తున్నట్లు కనిపించాలని ఆరాటపడుతున్నారు కానీ పూర్తిస్థాయిలో సిద్ధార్థవర్గం రాజకీయాలకు అంటిముట్టనట్లుగా ఉన్నారు అనేది అందరికీ తెలిసిన విషయం. నియోజకవర్గంలో వైకాపా ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందంటే కడుపులో కత్తులు పెట్టుకొని నవ్వుల పలకరింపుల్లా ఉంది. గత ఎన్నికల్లో అతిరథ మహారథులు, అర్థ, అంగ, ప్రజాబలం మెండుగా ఉండి, కళ్లతోనే రాజకీయాలు శాసించిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, నంద్యాల పార్లమెంటు టీడీపీ కన్వీనర్ మండ్ర శివానందరెడ్డిలు ఏకమై ఎన్నికల బరిలో దిగిన వారిని ధీటుగా ఎదుర్కొని ఎమ్మెల్యేగా ఆర్థర్‌ను గెలిపించిన సిద్ధార్థను వైకాపా అధిష్టానం పరిస్థితులను బట్టి వాడుకుంటుందా... గత అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటివరకు కారణాలు ఏవైనా కానీ సిద్ధార్థ దాదాపు నియోజకవర్గానికి దూరంగానే ఉన్నారు. కాగా సిద్ధార్థ ప్రతి ఎన్నికల్లో తన మద్దతుదారులను భారీగా గెలిపించుకుంటున్నాడు. సిద్ధార్థకు ఏదో పదవులు ఇచ్చాం అంటున్నారే గానీ అవి నియోజకవర్గ అభివృద్ధికి ఏవిధంగా ఉపయోగపడవనేది అందరికీ తెలిసిన విషయమేనని పలువురు అంటున్ననరు. మరి ఇప్పుడు కూడా వైకాపా అధిష్టానం చివరి నిమిషం వరకు వాడుకొని వదిలేస్తుందా... అదే జరిగితే మా పరిస్థితి ఏమిటని సిద్ధార్థవర్గం ప్రశ్నిస్తున్నారు. పార్టీ పరంగా ఏమి ఆశించకుండా పార్టీ కోసం స్వచ్ఛందంగా సేవ చేస్తున్న చిన్న పనులు కూడా జరగడంలేదని సిద్ధార్థవర్గం వాపోతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ చిన్న పనులకు వెళ్లినా ఎమ్మెల్యేవర్గం, సిద్ధార్థవర్గం అంటూ పోటీ పడడంతో అధికార పార్టీలో ఉన్న ఏ ఒక్క పని జరగడంలేదని, ఎక్కడి పనులు అక్కడ నిలబడి పోతున్నాయని అసంతృప్తి వైకాపా పార్టీ శ్రేణుల్లో తిష్ట వేసింది. వైకాపాతో కలిసి పోలేక, సిద్ధార్థ అందుబాటులో లేక, ఇదే పరిస్థితి కొనసాగితే సిద్ధార్థ మాట వింటారా? సహకరిస్తారా, మరోవైపు ఎమ్మెల్యే టీడీపీకి టచ్‌లో ఉన్న వారిని వెనకేసుకొని తిరుగుతున్నాడని ఆరోపణ సిద్ధార్థవర్గం చేస్తున్నారు. మరి నియోజకవర్గంలో వైకాపా పరిస్థితి ఏమిటి. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి టార్గెట్ ఎటూ... ఎందుకంటే వైకాపా అధిష్టానం సిద్ధార్థకు సహకరిస్తుందా...? లేదా ఇంకా నాన్చుడు ధోరణి అవలంభిస్తుందా... వేచి చూడాలి.

## నేడు మండల సర్వసభ్య సమావేశము

**కొవెలకుంట్ల,ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** నేడు కోవెలకుంట్ల మండల సర్వసభ్య సమావేశము నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మహమ్మద్ దౌలా చెప్పారు. ఈ సమావేశము మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 2./30గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో యంపిపి భీమిరెడ్డి రామచేంద్ర అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.కావున మండల సర్వ సమావేశమునకు మండలంలోని యంపిటిసి, జెడ్పిటిసి,సర్పంచులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నాలని ఆయన కోరారు.అధికారులు సమావేశమునకు వచ్చు సమయంలో వారికి సంబందించిన నివేదికలతో హాజరు కావాలని ఆయన కోరారు.

## భక్తిశ్రద్ధలతో గంధం,ఉరుసు ఉత్సవాలు

**హొళగుంద,ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో వెలసిన సద్గురు మేలుమనే సద్గురు సాయిబన్న తాత గంధం,ఉరుసు ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా రమణీయంగా జరిగాయి. ఆదివారం వేకువజామున గంధం గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి దర్గాకు చేర్చారు. దర్గాకు చేరుస్తున్న భక్తులు ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించారు. సాయంత్రం సాయిబన్న తాత ఉరుసు ఆశేష జనవాహిని మధ్య వైభవంగా జరిగింది. సాయిబన్న తాత ఉరుసుకు ఒక ప్రత్యేకత ఉంది. హొళగుంద వాస్తవ్యులైన శ్రీ సాయిబన్న తాత అరుడ సిద్దలింగప్ప తాత వారి ప్రియశిష్యులు కావడం గమనార్హం. హొళగుందలోనే కాకుండ ఆదోని కర్ణాటక మేరకు ఎన్నో ప్రాంతాలను తిరిగి ఎన్నో గ్రామాలకు ప్రజలకు అనేక మహిమలు చూపించి భక్తి పారవశ్యంతో ఎన్నో సుకీర్తనలు కీర్తించి గురువుకే మెప్పించిన గొప్ప మహాభక్తుడు,మహామహోన్నతుడు శ్రీ మేలుమనే సాయిబన్న తాత అని భక్తులు చెప్పుకుంటుంటారు. ఉరుసు సందర్భంగా విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. అలాగే పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, సర్పంచ్ చలవాది రంగమ్మ తనయుడు పంపాపతిలు విచ్చేసిన భక్తులకు అన్ని వసతులు కల్పించారు. అలాగే వచ్చిన భక్తులు కూడా శ్రీ సాయిబన్న తాత దర్గా వెనుక ఉన్న తుంగభద్ర కాలువ నిండుకుండలా ప్రవహిస్తుండడంతో చిన్నపిల్లలు,వృద్ధులు, ఆడపడుచులను చూసుకోవాలని వారు భక్తులకు సూచించారు.

## హెబ్బటం విఆర్‌ఏ మృతి

**హొళగుంద,ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో విఆర్‌ఏ నాగేషప్ప(50) అనారోగ్యంతో మృతిచెందినట్లు తహశీల్దార్ హుసేన్‌సాబ్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దినోజ్ కుమారన్‌లు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఆర్‌ఏ నాగేషప్ప గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో భాదపడుతున్నాడన్నారు. శనివారం రాత్రి అనుకోకుండ మృతిచెందడం చాలా భాదాకరమన్నారు. విఆర్‌ఏ నాగేషప్ప దహన సంస్కారాలకు ప్రభుత్వం తక్షణ సహాయం కింద అందించే రూ.15వేలు కుంటుంబానికి అందచేసినట్లు తెలిపారు. విఆర్‌ఏ ఆత్మకు శాంతి కలిగి,కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఆ భగవంతుడు అందించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం మండల అధ్యక్షులు మల్లయ్య,డివిజన్ ఉపాధ్యక్షులు సిద్దలింగప్ప,మండల ఉపాధ్యక్షులు మౌలాలి,గ్రామ తలారులు తిక్కయ్య,వీరనాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల తిప్ప భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**నందికొట్కూరు,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్యాల గ్రామంలోని తిప్పా భూములను ఇష్టానుసారంగా ఆక్రమించుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి.పక్కీర్‌సాహెబ్, వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆక్రమించిన భూములను జేసిబిలతో చదును చేస్తున్న పనులను పరిశీలించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు సర్వే నెం.172లో భూములను కొందరు అధికారుల అండతో అధికార పార్టీ నాయకులు దౌర్జన్యంగా చదును చేసుకోవడం దారుణమని, గతంలో కూడ కొంత మంది ఇక్కడ తిప్పను చదును చేసి లక్షల రూపాయలకు అమ్ముకున్నారని, అలాగే గ్రామంలోని పశువుల కొరకు గ్రేజింగ్ ల్యాండ్‌ను ఆక్రమించారని అధికారులు ఇప్పటికైన స్పంధించి ఆక్రమణలకు గురి అయిన భూములను కాపాడాలని లేని పక్షంలో భూమిలేని రైతులను సమీకరించి భూములను పంచడం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు, వెంకటేష్, వలి, మాబాష తదితరులు పాల్గొన్నారు.

## ఎపియుడబ్ల్యూజె మహాసభలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**నందికొట్కూరు,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** ఈ నెల 12న నంద్యాలలోని ఆర్.కె.ఫంక్షన్‌హాలులో జరిగే ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు మహాసభలకు హాజరుకావాలని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్‌ను కలిసి స్థానిక జర్నలిస్టు నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సంధర్భంగా ఎపియుడబ్ల్యూజె నందికొట్కూరు అధ్యక్షులు నాగేష్ (సాక్షి) గౌరవ అధ్యక్షలు జి.రామాంజనేయులు (వార్త), ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్(ఐన్యూస్), ఆంజినేయులు(విశాలాంధ్ర) మాట్లాడుతు నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేస్తు వారి సంక్షేమానికి కృషి చేస్తున్న ఎపిడబ్ల్యూజె మహాసభలకు జిల్లాలోని జర్నలిస్టులు పాల్గొని జయప్రదం చేయాలని మహాసభలో సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు.

## వాడ..వాడలా..జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

**మద్దికెర,ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని 19వ వార్డు నందు వీధి వీధిన..వాడవాడలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం మూడోరోజు ఆదివారం ఎంపిపి అనిత యాదవ్,డిఎస్ శ్రీనివాసులు నిర్వహించారు. వైసిపి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జగనన్నే మా భవిష్యత్తు..మా నమ్మకం నువ్వే జగనన్న..కార్యక్రమాన్ని సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు, వాలంటరీలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఇప్పటివరకు మీ కుటుంబానికి ఏపి ప్రభుత్వ పథకాలు లభించాయి..ప్రభుత్వం నుంచి ఇంకా చేయవలసిన పనులు ఏమైనా ఉన్నాయా..అని అడగడం జరిగింది. ప్రభుత్వ పథకాలతో ప్రతి ఇళ్లు ఒక వెలుగు వెలగాలని అర్హత ఉండి పథకాలందని వారి నుండి వినతులను స్వీకరించి త్వరలోనే పథకాలు అందేవిధంగా ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. అలాగే ప్రతి ఇంటి తలుపులకు,మెబైల్ ఫోన్‌కు సిఎం జగన్ ఫోటోతో కూడిన స్టిక్కర్లను అతికించడం జరిగింది. 8096082960కు మిస్డ్‌కాల్ ఇచ్చి మద్దతు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ కవిరెడ్డి కృష్ణ,గోపాల్ తదితరులున్నారు.

## మంచినీటి బోరుకు మరమ్మతులు

**గడివేముల, ఏప్రిల్09, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేములలోని పిహెచ్‌సిలో ఉన్న మంచినీటి బోరును ఆదివారంనాడు నంఽ్యాలకు చెందిన రిటైర్డ్ అధికారి శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో మంచినీటి బోరును రిపేరీ చేయించి వాడుకలోకి తెచ్చారు. దీంతో స్థానిక కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రిటైర్డ్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూఊ గడివేముల మండలవ్యాప్తంగా ఎక్కడైనా మంచినీటి బోరు రిపేర్లు ఉంటే 9491418119 నంబర్‌ను సంప్రదిస్తే ఉచితంగా బోరు రిపేరీ చేయిస్తామని హామీ ఇచ్చారు.

## ఆధునిక వైద్యం... చికిత్సా విధానాలపై నూతన ఒరవడి

**- రాష్ట్ర ఐఎంఏ సదస్సులో వైద్యులు**

**నంద్యాల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** ప్రజలందరికి అత్యవసర చికిత్సలు అందుబాటులోకి వచ్చి ఆధునిక వైద్యంతో రోగాలు నయం చేసే బాధ్యతను వైద్యులు తీసుకుంటున్నారని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డా.రవికృష్ణ పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని ఐఎంఏ ఆధ్వర్యంలో క్రిటికల్ కేర్ సెంటర్ ఇండస్ హార్ట్ ఇన్సిట్యూట్, ఇంటెన్సివ్ ట్రామా కేర్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వైద్య విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏపీ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులు డా.సుబ్బారెడ్డి, సంయుక్త కార్యదర్శి డా.విజయభాస్కర్‌రెడ్డి, డా.అనిల్‌కుమార్, డా.రాకేష్‌రెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. నంద్యాల జిల్లా ఐఎంఏ అధ్యక్షుడు డా.జఫ్రుల్లా ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు జిల్లా కేంద్రమైన నంద్యాలలో నూతన వైద్యవిధానాలను దీర్ఘకాలిక జబ్బులకు ఆధునిక వైద్యచికిత్సలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. వివిధ నగరాల నుండి వచ్చిన ప్రముఖ సూపర్ స్పెషాలిటీ వైద్యులు సంపత్, రాజశేఖర్ చక్రవర్తి, ఘనశ్యామ్, సామవేదం శ్రీనివాస్, ప్రదీప్, సునీల్ పాండ్యా, జహంగీర్, ఆషీమా, సుబ్బారెడ్డిలు పలు అంశాలపై సుదీర్ఘంగా జబ్బులపై వివరించారు. సమావేశంలో డా.విజయభాస్కర్‌రెడ్డి, డా.హరినాధ్‌రెడ్డి, డా.శ్రీధర్‌రెడ్డి, ప్రముఖ వైద్యులు డా.సహదేవుడు, డా.మధుసూదన్‌రావు, డా.నాగమణి, డా.వసుధ, డా.సౌజన్య, డా.మాధవి, డా.చరిష్మాతోపాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 250మంది వైద్యులు, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వేల్పనూరులో జగనన్నే మా భవిషత్తు కార్యక్రమం

**వెలుగోడు,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని వేల్పనూరు గ్రామంలో వైకాపా నాయకులు జగనన్నే మా భవిషత్తు కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, తిరుపంరెడ్డి, ఇలియాస్ మాట్లాడుతు గత ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలు టిడిపి వారికే దక్కేవని నేడు సి.యం.వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత మాదేనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహా రథసారధులు, వాలెంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్09,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణకు హైదరబాద్ వాస్తవ్యులు సబున్‌కర్ కుటుంబ సభ్యులు రూ.1,00,151/-ల విరాళమును దేవస్థానం పర్యవేక్షకురాలు దేవికకు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు.తదుపరి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.

## మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం గురించి దిశానిర్దేశం

**- చల్లా విఘ్నేశ్వరరెడ్డి**

**అవుకు,ఏప్రిల్9,ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని చల్లా పార్టీ కార్యాలయం నందు ఆదివారం మా నమ్మకం నువ్వే జగనన ్న కార్యక్రమం గురించి చల్లా విఘ్నేశ్వరరెడ్డి దిశానిర్ధేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని గృహసారథులు,వలంటీర్లకు ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.అలాగే వలంటీర్లకు,గృహసారథులకు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం గురించి దిశా నిర్దేశం చేశారు.అదే విధంగా రాష్ట్రంలో మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రజలకు జగనన్న సారథ్యంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం,అభివృద్ధి ఫలాలను ప్రతిఒక్కరికి వివరించేందుకు ఈ కార్యక్రమ నినాదమని ఆయన తెలియజేశారు.ప్రస్తుత వైసీపీ ప్రభుత్వానికి గత ప్రభుత్వానికి మధ్య తేడాలను వివరించి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాల గురించి తెలియజేయాలని వలంటీర్లకు, గృహసారథులను ఆదేశించారు.వలంటీర్లు,గృహసారథులు ప్రజల అవసరాలను తీరే ్చ బాధ్యత వారికి ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వలంటీర్లు,గృహసారథులు పాల్గొన్నారు.

## ఘనంగా యేసుక్రీస్తు పునరుత్థాన వేడుకలు

**మంత్రాలయం,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో యేసుక్రీస్తు పునరుత్థాన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ వేడుకలను జరుపుకున్నారు.ముఖ్యంగా మండల పరిధిలోని మాధవరం,రాంపురం,కాచాపురం,ఖగ్గల్లు,టి.నారాయణపురం,52-బసాపురం,రచ్చుమర్రి, సుంకేశ్వరి,మాలపల్లి,సింగరాజనహళ్ళి,పరమాన్‌దొడ్డి,వగరూరు,వి.తిమ్మాపురం,బూదూరు ,సూగూరు,చిలకలడోణ,కల్లుదేవకుంట,మంత్రాలయం,చెట్నహళ్ళి గ్రామాల్లో ఈ పునరుత్థాన వేడుకలను క్రైసస్త్వ సోదరులు జరుపుకున్నారు.ఈ వేడుకల సందర్భంగా డిసి వేదనాయకం,పాస్టర్ రాజన్న ఆధ్వర్యంలో వేకువజామునుండే ఇంటింటికీ తిరుగుతూ యేసుక్రీస్తు పునరుత్థాన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ భూప్రపంచంలో మరణాన్ని జయించిన ఒకేఒక దేవుడు యేసుక్రీస్తు మాత్రమే అని తమ వర్తమానంలో తెలిపారు.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి ; వైసీపీ నాయకులు

**- కౌతాళంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం....**

**కౌతాళం, ఏప్రిల్09, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలో ఆదివారం మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని వైఎస్సార్సీపీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల నాయకులు దేశాయ్ ప్రహ్లాద ఆచారి, వైస్ ఎంపీఈప బుజ్జిస్వామి, మాజీ ఎంపిటీసీ చౌదరి బసవ, సర్పంచ్‌పాల్ దినకర్, స్కూల్ చైర్మన్ వడ్డే ఉప సర్పంచ్ తిక్కయ్య, రామన్న, సమద్, భీమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు, విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. ఇందులో అమ్మ ఒడి, రైతు భరోసా, జగనన్నతోడు, సచివాలయాల ఏర్పాటు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. వీటితో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నకు మరోసారి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్‌లను, కర పత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.

## ప్రభువైన యేసుక్రీస్తు మృత్యుంజయుడు

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** ప్రపంచ మానవాళి కోసం ప్రభువైన యేసుక్రీస్తు మరణించాడని లేఖనంలో రాయబడిన విధంగా తాను మూడో రోజు సమాధి నుండి లేచాడని ప్రభువైన యేసుక్రీస్తు మృత్యుంజయుడని టీబీఆర్చ్ చర్చి రెవ.విజయభాస్కర్ తెలిపారు. పునరుత్థానం పండుగను పురస్కరించుకుని నంద్యాల పట్టణంలోని తెలుగు బాప్టిస్టు రక్షణాలయంలో పునరుత్థాన పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హడక్ కమిటీ చైర్మెన్ లిగాడి కోలా ప్రసాద్, సభ్యుడు యెన్నబరి రాజు, కోల జవహర్, కమిటిసభ్యులు, క్రైస్తవసోదరి సోదరీమణిలు, మాజీ కమిటి సభ్యులు అధిక సంఖ్యలో ప్రార్థనలో పాల్గొన్నారు. ఈసందర్భంగా రెవ.విజయభాస్కర్ మరణం యేసుక్రీస్తును బంధించి ఉంచడం అసాధ్యమని తెలిపారు. పాపుల రక్షణ కొరకు మరణించి సజీవుడయ్యాడని వ్యాఖ్యానించారు. ఈకార్యక్రమంలో మాజీ గౌరవాధ్యక్షులు క్రిష్టఫర్, కనకంరాజు, మాజీ అధ్యక్షులు ఇమ్మానియేలు, చిలకల సాల్మోన్, మన్నెంపల్లి రాజు, మాజీ కౌన్సిలర్ దిలీప్, స్త్రీల సమాజం అధ్యక్షురాలు కళ్యాణమ్మ,కమిటీ సభ్యులు సరోజమ్మ, ఉమాదేవి, లలితమ్మలు పాల్గొన్నారు. ముందుగా ప్రత్యేక పాటలతో క్రైస్తవులను అలరించాయి.

## ఉపాధి కోసం వెళ్లే కూలీలకు ప్రమాదం జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత

**బేతంచెర్ల,ఏప్రిల్9,ప్రభాతవార్త:** నగర పంచాయతీ పరిధిలోని వ్యవసాయ కార్మికులకు గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులులేక ఇతర ప్రాంతాలకు ఉపాధికి వెళ్లే కూలీలకు ఏదైనా ప్రమాదం జరిగితే రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యతని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా నాయకులు ఆర్.ఈశ్వరయ్య,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు హైమావతిలు అన్నారు.ఆదివారం మండల పరిధిలోని బుగ్గానిపల్లె నుండి బనగానపల్లె మండలం కైప,టంగుటూరుకు ఉపాధి కోసం వెళ్లిన కూలీలతో వారు మాట్లాడినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేతంచెర్ల నగర పంచాయతీ హోదాను కల్పించడంలో భాగంగా బుగ్గానిపల్లెను నగర పంచాయతీ పరిధిలోకి తేవడంతో ఉపాధిహామీ పనులు అధికారులు కల్పించడంలేదన్నారు.దీంతో ఉన్న ఊరిలో పనులులేక ఉపాధి కోసం కూలీలు 10 మంది వెళ్లాల్సి న ఆటోలో 25 మంది వెళ్లి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నరన్నారు.అన్ని రకాలుగా ఇబ్బందులకు గురవుతున్న కూలీలకు బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలోనే ఉపాధి హామీ పనులను కల్పించాలని డిమాండ్ చేశారు.లేనియెడల వ్యవసాయ కార్మిక చట్టం కనీస వేతనం రూ.600లు ప్రకారం కూలీలకు దినకూలీ చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు,కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మాదిరి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ

**గడివేముల, ఏప్రిల్09, ప్రభాతవార్త ;** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారంనాడు మాదిరి ఎన్నికల నిర్వహణ కార్యక్రమం నిర్వహించారు. మాదిరి ఎన్నికల్లో భాగంగా ఈనెల 5వ తేదీన ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల పేర్లు నామినేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే సాధారణ ఎన్నికలు ఎలా నిర్వహిస్తారో అన్న అంశంపై విద్యార్థులకు విపులంగా వివరించారు. ఓటర్ల జాబితా తయారీ విధానం, ఓటర్ల సంఖ్య, బ్యాలెట్ బాక్సు, పేపర్ సీలు, బ్యాలెట్ పేపర్, నామినేషన విధానం, పోలింగ్ బూత్, ఎన్నికల సిబ్బంది నియామకం, రిటర్నింగ్ ఆఫీసర్ పనితీరు, ఎన్నికల కమిషన్ రహస్య ఓటింగ్ విధానం ఎలా ఉంటుంది అనే విషయాలపైన సంపూర్ణ అవగాహన విద్యార్థులకు కల్పించారు. మాదిరి ఎన్నికల్లో భాగంగా 11వ తేదీన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించి గెలుపొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటించడం జరుగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం దస్తగిరమ్మ, ఉపాధ్యాయులు కళ్యాణ్, నాగన్న, హేమేంద్ర, షాహిదా, రెహనా, జగదీష్‌లు పాల్గొన్నారు.

## ఈరన్నస్వామివారి రాజగోపురం నిర్మాణానికి రూ.లక్ష విరాళం

**కౌతాళం, ఏప్రిల్09, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయ రాజగోపురం నిర్మాణం కోసం ఆదివారం కర్నూలుకు చెందిన కె.విజయ్‌కుమార్, వారి కుటుంబ సభ్యులు రూ.1,01,700 విరాళంగా అందజేశారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు స్వామివారి దర్శనం కల్పించి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలు, ఆశీర్వాదాలు కల్పించి, బాండు పేపర్‌ను అందించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ స్వామివారి ఆలయ అభివృద్ధికి మున్ముందు కూడా అందజేస్తామన్నారు. స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్‌స్వామి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు

**- యేసుక్రీస్తు సందేశాలను వివరించిన రెవరెండ్ ఫాదర్ అనిల్‌కుమార్,**



**ఆదోనిలీగల్, ఏప్రిల్09, ప్రభాతవార్త ;** పట్టణంలోని మండిగిరి, కతోలిక, ఆయా చర్చిలలో ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక బాలయేసు కతోలిక చర్చిలో హైదరాబాద్ నుంచి వచ్చిన రెవరెండ్ ఫాదర్ అనిల్‌కుమార్, స్థానిక చర్చి రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం యేసుక్రీస్తుపై సందేశాలను వివరించారు. యేసుక్రీస్తు పాపుల కోసం ఈ లోకానికి వచ్చి శిలువలో మరణించాడన్నారు. మూడు రోజుల తర్వాత తిరిగొచ్చి శిలువను జయించి తిరిగి వచ్చాడన్నారు. యేసు ప్రభు సందేశాలు అందరికీ నచ్చుతాయన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఉపాధ్యాయులకు క్షమాపణ చెప్పాలి

**నందికొట్కూరు,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** సమాజంలో గౌరవ పదమైన ఉపాధ్యాయుల పట్ల అవమానకరంగా మాట్లాడిన పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు గాదె.రోశన్న డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు నిత్యం ఉపాధ్యాయులపై కక్ష్య సాధింపు చర్యగా వ్యవహారిస్తూ పరుష పదజాలంతో దూషించడం, సస్పెన్స్ చేయడం, దోశులుగా చిత్రకరించడం మంచిది కాదని, విద్యాక శాఖ ఉన్న మీకు మేము కుటుంబ సభ్యులతో సమానమని అలాంటిది వేధించడమే ధ్యేయంగా ప్రవర్తించడం శోచనీయమన్నారు. నాడు-నేడు డబ్బులు దోచుకున్నారా-మింగేశారా ? అనడడం ఏంటని మేము కాంట్రాక్టర్లం కాదని, అది మా జాబ్ చార్ట్ కాదన్నారు. అప్పటి విద్యాశాఖ సలహాదారుడు ఆకుమూరి మురళీ ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను ఒప్పించి పనులు అప్పగించారని, ఆయనకు కాంట్రాక్ట్ వ్యవస్థపై నమ్మకం లేక తమ పాఠశాలలను ఉపాధ్యాయులు నాణ్యతగా పనులు చేయించుకుంటారని బావించి అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని, విద్యార్థులకు కావలసిన విధంగా ఉపాధ్యాయుల పనులు నాణ్యతతో ఉంటాయని, ప్రమాణికమైన సలహాలు సూచనలు ఇస్తూ, పేస్-1 కింద నిధులు సకాలంలో విడుదల చేస్తూ పనులను పూర్తి చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన రాజీనామా చేసి వెళ్ళిన తరువాత వచ్చిన ఫేస్-2లో నిధులు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతున్నదని ఆరు నెలల ముందు ఒక విడత నిధులు జమచేశారు ఈ విషయం మీకు తెలియదా ఇవన్ని ఏమి చూడక ఉపాధ్యాయులను ప్రజల ముందు, విద్యార్థుల ముందు దోషులుగా చిత్రీకరిస్తూ ఆనంద పడడం సరికాదన్నారు. ఒక వైపు పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సమయంలో ముఖ్య కార ్యదర్శీ తనిఖీల పేరుతో ఉపాధ్యాయులను అవమానించడం దారుణమన్నారు.

## ఈబిసి కాలనీలో జగనన్నే మా భవిష్యత్తు..

**హొళగుంద,ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు హొళగుందలోని ఈబిసి కాలనీలో సచివాలయ కన్వీనర్లు,వాలంటరీలు, గృహసారథులు క్యాపింగ్ చేశారు. మండల కన్వీనర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసాలు కాలనీలో ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ప్రజలకు వద్దకు వెళ్లి నాడు-నేడు కరపత్రం చదివి ప్రతి ఇంటికి అందించి కుటుంబ సభ్యుల అనుమతితో ఇంటి డోర్‌లకు మొబైల్ స్లిక్కరింగ్ అతికించి వారి ఫోన్‌లతో మిస్డ్‌కాల్ ఇప్పించారు. ప్రజామద్దతు పుస్తకంలో ప్రశ్నాపత్రాలు చదివి ఆ రశీదును ఇంట్లో వారికి అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో ప్రజలందరు జగన్‌కు అండగా నిలిచి మరోమారు ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి భర్త హనుమప్ప,సచివాలయ కన్వీనర్లు ఎం ఫజుల్ రహిమాన్,బకారి చంద్రి,రవికాంత్,గృహసారథులు హనీస్,నాగరాజు, మహమ్మద్,సత్తార్,వాలంటరీలు మహబూబ్‌భాషా,నూరుల్లా, అయూబ్,జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని మార్లమడికి,వందవాగిలి,లింగంపల్లి,ఎల్లార్తి తదితర గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నాయకులు నిర్వహించారు.

## జర్నలిస్టును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**వెలుగోడు,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** పట్టణంలోని సీనియర్ రిపోర్టర్ సుల్తాన్ మొహిద్దీన్ అనారోగ్యానికి గురై ఇటీవలే మేజర్ ఆపరేషన్ చేయించుకున్నాడు. ఈ విషయం తెలియడంతో శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించి పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి.మండల అధ్యక్షులు అన్నారపు శశిరెడ్డి, మాజీ సర్పంచ్ ముల్లా అబ్దుల్ కలాం, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చల్లా శ్రీలక్ష్మి

**అవుకు,ఏప్రిల్9,ప్రభాతవార్త:**

అవుకు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో వెలసిన పెద్దమ్మ తల్లికి అవుకు జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చల్లా ప్రభాకర్‌రెడ్డి పిలుపు మేరకు ఉప్పలపాడు గ్రామంలో వెలసిన గ్రామ పెద్దమ్మ తల్లి గుడిలో మరియు కంబగిరిస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆమె తెలియజేశారు.స్వామివారి దీవెనలు అవుకు మండల ప్రజలందరి పై ఎల్లవేళలా ఉండాలని ప్రజలు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరుకున్నట్లు ఆమె తెలియజేశారు.ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో చల్లా వారసులు చల్లా రాజ్యాభిషేక్‌రెడ్డి,జూనియర్ చల్లా రామకృష్ణారెడ్డి,వైసీపీ యువనాయకులు చల్లా చైతన్యరెడ్డి,చల్లా విక్రాంత్‌రెడ్డి,చల్లా సాయిచరణ్ రెడ్డి మరియు చల్లా అభిమానులు,కార్యకర్తలు,నాయకులు,గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు మరణించి తిరిగి లేచుట ప్రపంచానికి ఒక వరం..

**- పునరుత్థానం వేడుకల్లో పాల్గొన్న మురళీమోహన్‌రెడ్డి..**





**కోసిగి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** పరిశుద్ధుడైన యేసుక్రీస్తు మరణించి తిరిగి లేచుట అనేది ప్రపంచ మానవులకు ఒక వరం లాంటిదని, ఇది క్రైస్తవులకు మాత్రమే కాదని, అందరికి సంబందించిన విషయమని వైకాపా మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి అన్నారు.. పునరుత్థానం వేడుకల్లో భాగంగా ఆదివారం యేసుకృపా ప్రార్ధన మందిరంలో పాస్టర్ ప్రేమ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ప్రార్ధన వేడుకల్లో మురళీమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులు అత్యంత భక్తితో కొలిచే యేసుక్రీస్తు మానవాళి పాపాలను మోసికొని సిలువపై మృతి చెంది మూడో రోజు తిరిగి లేచుట అనేది ఎంతో గొప్ప అద్భుతమన్నారు.. మనుషులు చేసిన పాపాలను తుడివేసి ప్రాణత్యాగం చేసిన యేసుక్రీస్తు అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయన చేసిన హిత బోధలను స్వీకరించి మంచిగా ప్రవర్థించాలని కోరారు.. అనంతరం క్రైస్తవులకు పునరుత్థాన శుభాకాంక్షలు చెప్పారు.. ఈ సందర్భంగా పాస్టర్ ప్రేమ్‌కుమార్ ఆయనకు శాలవలతో సన్మానించి పూలమాలలతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో మండల యువనాయకులు మఠం జగదీష్‌స్వామి, పాఠశాల చైర్మన్ ముకుంద కృష్ణమూర్తి, గానుగ వీరస్వామి, ఈరమ్మ, పూల వీరస్వామి, సంఘసభ్యుడు కొమ్మురామన్న, చర్చి సభ్యులు యల్లప్ప, లాజర్, రాజు, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా క్రీస్తు పునరుత్థానం పండుగ



**నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 9, ప్రభాతవార్తః**
నంద్యాల పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డులోని పరిశుద్ధ సిలువ అధ్యక్ష ఆలయంలో క్రీస్తు పునరుత్థానం పండుగ (ఈస్టర్)ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 3గంటలకు జరిగిన ప్రార్థనల్లో డీనరీ ఛైర్మెన్ కె.జోషప్ వాక్య సందేశాన్ని అందించారు. 2023 సంవత్సరానికి పూర్వం క్రీస్తు పుట్టుక అనంతరం తిరిగి పునరుత్థానం పండుగ క్రైస్తవుల్లో ప్రపంచవ్యాప్తంగా ఆహ్లాదకరమైన, ఆనందకరమైన వాతావరణంలో ఈస్టర్ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. పాపుల కొరకు సిలువపై మరణించి తిరిగి మూడవ రోజు సమాధి నుండి లేచి లేఖనంలో పేర్కొన్నట్లు సజీవుడయ్యాడు. ఈకార్యక్రమంలో గురువులు, కమిటీసభ్యులు, పెద్దఎత్తున క్రైస్తవ సోదరి, సోదరీమణులు పాల్గొన్నారు. అలాగే ఉదయం 8గంటలకు నిర్వహించిన ప్రార్థనల్లోను పెద్ద సంఖ్యలో పాల్గొనగా రెవ.వి.పాల్ రాజారావు వాక్యసందేశాన్ని అందించారు.

## నిరాశ్రయుల వసతిగృహాన్ని తనిఖీ చేసిన సీడబ్ల్యూసీ సభ్యులు

**నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 9, ప్రభాతవార్తః**



నంద్యాలపట్టణంలోని నందమూరినగర్‌లో ఉన్న స్టార్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న నిరాశ్రయుల వసతిగృహాన్ని ఉమ్మడిజిల్లాల బాలల సంక్షేమ సమితి (సీడబ్ల్యూసీ) సభ్యులు పి.స ంజీవరెడ్డి, ఎన్.మురళీకృష్ణ, కె.మధు సుధాకర్‌లు జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతిగృహంలోని రికార్డులను, బాలలకు కల్పిస్తున్న వసతులు, పిల్లల సంరక్షణ తదితర వాటిని పరిశీలించి బాలలతో మాట్లాడి వారికి అందుతున్న వసతులు గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్టార్ సొసైటీ ద్వారా నిర్వహించబడుతున్న వీధి బాలల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈవసతి గృహంలో బాలలకు చక్కటి వసతి సౌకర్యం కల్పించడంతోపాటు బాలల చదువు పట్ల, ఆటలపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో స్టార్ సొసైటీ నిర్వాహకులు సుబ్బరాయుడు, సిబ్బంది లక్ష్మీదేవి, బాలలు పాల్గొన్నారు.

## 'జగనన్నే మా భవిష్యత్తు'కు విశేష స్పందన..

**- జగనన్న పాలనలో సంక్షేమం అందరికి సమానం..**



**కోసిగి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** విశేష స్పందనతో జగననేన మా భవిష్యత్తు కార్యక్రమం ముందుకు సాగుతోందని, వైకాపా మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి, ఎంపీపీ లవకుశ ఈరన్నలు పేర్కొన్నారు.. ఆదివారం మూడోరోజు మండల పరిధిలోని పలు గ్రామాలతో పాటు మండల కేంద్రమైన కోసిగిలో "జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్" కార్యక్రమాన్ని మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు గృహసారథులు, వాలంటరీలు, కన్వీనర్‌లతో కలసి ఇంటింటికి తిరుగుతూ జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు గురించి అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనకు బ్రహ్మ రథం పడుతున్నారని, ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు మళ్లీ జగనన్నే సీఎం కావాలని దృఢ ఆశయంతో ఉన్నారని, అక్కడ జగనన్న, ఇక్కడ బాలనాగిరెడ్డి పాలనకు నీరాజనాలు పలుకుతున్నారని చెప్పారు..ఎన్నికలే సమయంలోనే ప్రజల వద్దకు వెళ్లే నాయకులను ఎంతో మందిని చూసామని, కానీ జగన్ మాత్రం ఎన్నికలతో పనిలేకుండా గెలిచిన దగ్గరి నుండి ప్రజల వద్దకే పాలన, గడప గడపకు మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగన్ అంటూ నిత్యం ప్రజలతోనే ఉంటూ ప్రజల వద్దకే ప్రభుత్వం అనే విధంగా చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని చెప్పారు..ప్రతి ఇంటికి జగన్ స్టిక్కర్లు, వాల్‌పోస్టర్లను వారే అతికించుకుంటున్నారని తెలిపారు..ఈ కార్యక్రమంలో అన్ని సచివాలయాల గృహసారథులు, కన్వీనర్లు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు..

## 'కనులపండువగా క్రీస్తు పునరుద్ధాన వేడుకలు'

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** మండలంలోని వివధ గ్రామాల్లో నెలకొన్న ప్రార్ధనామందిరాల్లో ఈస్టర్ పండుగను పురష్కరించుకొని ఆదివారం క్రీస్తు పునరుద్ధాన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. యోసుక్రీస్తు గుడ్‌ఫ్రైడే నాడు సిలువలో సర్వమానవాళి పాపం విముక్తికోసం మరణించి మూడవరోజు పునరుత్థానమైన దినాన్ని క్రైస్తవ సోదరులు 'ఈస్టర్'గా జరుపుకుంటారు. ఇందులో బాగాంగానే మండలంలోని బెలుం తిమ్మనాయినిపేట, కల్వటాల, కొలిమిగుండ్ల, బెలుంశింగవరం, నందిపాడు, తుమ్మలపెంట, అంకిరెడ్డిపల్లె, కనకాద్రి పల్లె తదితర అనేక గ్రామాల్లో శనివారం అర్ధరాత్రి నుండే ఏసు గీతాలను అలపిస్తూ పునరుత్థాన క్రీస్తుప్రభువు స్వరూపాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా జాగరణ మహోత్సావం. సమిష్టి దివ్యపూజా బలిని సమర్పించారు. అనంతరం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామపుర వీధుల్లో ప్రార్థనలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరిపై, మరొకరు రంగులు చల్లుకుంటూ, చిన్నా,పెద్దా తేడా లేకుండా ఈస్టర్ వేడులకల్లో మునిగితేలారు.



## రామాలయంలో ఉత్తరకాండ ధన్వంతరి మహాయజ్ఞం



**నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 9, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణం సంజీవనగర్‌లోని శ్రీ కోదండ రామాలయంలో ధన్వంతరి మహాయజ్ఞంను గత నాలుగు రోజుల నుండి నిర్వహిస్తూ ఆదివారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ప్రాఃత కాలపుపూజలు, సుందరకాండ యజ్ఞం, జయాది హోమం, శ్రీరామ పట్టాభిషేక హావనం, శ్రీరామ సీతా లక్ష్మణ భరత శతృఘ్న సమేత శ్రీ ఆంజనేయ స్వామి మూలమంత్ర హోమాలు, బలి ప్రదానం, మహాపూర్ణావతి, కలశ ఉద్వాసనతోపాటు శ్రీఆంజనేయస్వామికి విశేష సుందర అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భగవత్ సమాజ్‌సేవ ఆధ్వర్యంలో లోక కళ్యాణం కోసం విశేష దైవ కార్యక్రమాలు, మహాయజ్ఞాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సముద్రాల సూరయ్య, వంకదార మధుసూదననరావు, మాఘం గురుప్రసాద్, దేవరశెట్టి శ్రీనివాసులు పేర్కొన్నారు. పూజారులు నటరాజ శర్మ, కార్తికేయ శర్మలు యజ్ఞ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులు అధికసంఖ్యలోపాల్గొని కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు.

## ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జన్మదిన వేడుకలు



**గోనెగండ్ల ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నెరుడుప్పల గ్రామంలో గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డిటి ఏటియల్ సుబ్రమణ్యం మాట్లాడుతూ విన్సెంట్‌ఫెర్రర్ మానవ రూపంలో ఉన్నదైవ స్వరూపులని,పేదల పెన్నిధి అని స్పందించు సాయనందించు అనే నినాదంతో స్పెయిన్ దేశం నుండి మన దేశంకు వచ్చి వెనక బడిన గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడు,గుడ్డ,నీడ,విద్య,వైద్యం అందించి అభాగ్యులైన వారికి ఆదరించి వారి ఆర్థిక అభివృద్ధికి ఎన్నో సేవలను అందించడానికి ఆర్డీటి అనే సంస్థను స్థాపించి సేవలను అందించారు .ఈ కార్యక్రమంలో రామాంజినేయులు,సురేష్,అంగన్వాడి కార్యకర్త గోవిందమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన మసీదు నిర్మాణానికి రూ.50,116 విరాళం అందజేత



**గోనెగండ్ల ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని స్థానిక మెట్టివీధిలో నూతనంగా మసీదు నిర్మాణం ముస్లిం సోదరులు నిర్మిస్తున్నారు.గ్రామంలో ముస్లిం సోదరులు ఎవరికి చేతనైనంత వారు మసీదు ఆర్థిక సహాయం అందజేస్తున్నారు.అలాగే గోనెగండ్లలో ముస్లీం సోదరులు జనాభా ఎక్కువగా ఉంది. అందుకు ముస్లిం సోదరులు నవాజ్ ప్రార్థనల కొరకు నూతనంగా మసీదు నిర్మిస్తున్నారని తెలిపారు.మసీదు నిర్మాణం కొరకు తన వంతుగా గంజహళ్లి బడేసాహెబ్ దర్గా పీఠాధిపతులు సయ్యద్ చిన్న ముద్గోల్ రూ. 50,116 ముస్లీం మత పెద్దలకు నగదుగా అందజేశారు.ముస్లీం మత పెద్దలు సయ్యద్ చిన్న ముద్గోల్‌కు శాలువ,పూలమాలతో సన్మానం చేశారు.వారు వారి కుటుంబసభ్యులు క్షేమంగా ఉండాలని ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా రఫీక్ హాఫీసాబ్,ఎస్ ఎన్ మాబువలి మాట్లాడుతూ గ్రామంలో మసీదు నిరా ్మణం చేపట్టుతున్నాము,ముస్లీం సోదరులు సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మత పెద్దలు కట్టుబడి ఖలీల్,కట్టుబడి షబ్బీర్,అల్లాబాకష్,ఉస్మాన్,బడేసా,అక్బర్,గౌస్ మెద్దిన్,మన్సూరు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్09,ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు నటరాజ నృత ్యకళాశాల,శ్రీశైలం వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంల మహగణపతిం,మూషికవాహన,అదిగోదిగో శ్రీశైలం,శివుడు తాండవమాడే తదితర గీతాలకు లక్ష్మి,ఆశ్రీత,గీత,వెంకటపూజిత,వరలక్ష్మి తదితరులు నృత్యప్రదర్శన చేయడం జరిగింది.కాగా ఈనిత్య కళారాధనలో ప్రతిరోజు హరికథ,బుర్రకథ,సంప్రదాయ నృత్యం,వాయిధ్య సంగీతం,భక్తిరంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.



## ప్రజా సంక్షేమానికి వైసిపి పెద్దపీట



**ఎమ్మిగనూరు ,ఏప్రిల్ 09 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేసిందని 33వ వార్డు ఇంచార్జీ వడ్డె వీరేష్ తెలిపారు. ఆదివారం వార్డులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు ఇంటింటికి తిరిగి జగనన్న మా నమ్మకం స్టిక్కర్లను అతికించారు. ఈకార్యక్రమంలో కన్వీనర్లు సోమిరెడ్డి, గోవిందు, రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అన్నే మా భవిష్యత్



**ఆత్మకూరు ఏప్రిల్ 09, ప్రభాతవార్త :**
శ్రీశైలం నియోజక వర్గం ఆత్మకూరు మండలం వడ్లరామాపురం గ్రామం సచివాలయ పరిదిలో గౌరవనీయులు ఎమ్మెల్యే శ్రీ శిల్పా చక్రపాణిరెడ్డి గారి ఆదేశాలమెరకు జగన్ అన్నె మాభవిష్యత్ కార్యక్రమంలో బాగంగా సచివాలయ కన్వినర్,జెసియస్ కన్వినర్ శివశంకర్‌రెడ్డి ఆద్వర్యంలో ప్రతికుటుంబ ం దగ్గరికి వెళ్శి గత ప్రభుత్వం చేసిన పనులకు, మరియు ఈ ప్రభుత్వం చేసిన పనులకు వ్యత్యాసం తెలియజేస్తు ప్రభుత్వ పధకాలు తెలియజేస్తు ప్రతి కుటుంబం అనుమతితో మా నమ్మకం నీవే జగనన్న స్టికర్లు అతికించుకుంటూ కొనసాగుతున్న కార్యక్రమం మా నమ్మకం నీవే జగన్ అన్నా, ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రాజారెడ్డి,మౌలాలి,శేషిరెడ్డి,సచివాలయ కన్వినర్‌లు, గృహసారదులు,వాలెంటరీలు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## నేడు విద్యుత్తు చార్జీలపై నిరసన

**నందవరం, ఏప్రిల్ 9, ప్రభాతవార్తః**



మండల కేంద్రమైన నందవరంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మిగ నూరు నియోజకవర్గ ం మాజీశాసనసభ్యులు బీవీ.జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు పెంచిన కరెంటుచార్జీలను తగ్గించాలని సోమవారం ఉదయం 10గంటలకు నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు మండల క్లస్టర్ ఇంచార్జి కాశీం వలి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయల్దేరి సబ్‌స్టేషన్ వరకు నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు కాశీం వలి తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి విద్యుత్తు అధికారికి వినతిపత్రం ఇవ్వనున్నట్లు ఆయనతెలిపారు. ఈకార్యక్రమానికి నందవరం మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కూలింగ్ వాటర్ చలివేంద్రం ప్రారంభించిన రహిమాన్



**బనగానపల్లె,ఏప్రిల్9,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో చల్లని మినరల్ వాటర్ చలివేంద్రాన్ని కూరగాయల రహిమాన్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా రహిమాన్ మాట్లాడుతూ బనగానపల్లె కూరగాయల మార్కెట్‌కు ప్రతి నిత్యం వందల సంఖ్యలో ప్రజలతోపాటు వ్యాపారస్తులు ఇక్కడి వస్తుంటారని వారికి దాహార్తిని తీర్చడానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో చల్లని వాటర్ క్యాన్లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి రోజు మూడుసార్లు చల్లని వాటర్ క్యాన్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సొంత ఖర్చులతో బనగానపల్లె పట్టణంలో ప్రధాన రహదారుల్లో మరియు రద్దీ ఉన్న ప్రాంతాల్లో చల్లని వాటర్‌ను అందించడం జరుగుతుందన్నారు.బనగానపల్లె కూరగాయాల మార్కెట్ షాపు యజమానుల తరుపున ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షాకీర్,తిరుపాల్ గౌడ్,మార్కెట్ యూనియన్ హమాలీలు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**బనగానపల్లె,ఏప్రిల్9,ప్రభాతవార్త:**



బనగానపల్లె పట్టణంలోని ఎంపిడివో కార్యాల యంలోని పొదుపు భవనంలో సోమవారం బనగానపల్లె మండల సర్వసభ్య సమావేశాని ్న ఎంపిపి మానసవీణ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో ఏ.శివరామయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి ముఖ ్య అతిథిగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరుకా నున్నట్లు ఆయన తెలిపారు. జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు,సర్పంచ్‌లు,వివిధ శాఖల అధి కారులు సమావేశానికి హాజరుకావాలని ఆయన తెలిపారు.మండలస్థాయి అధికారులు వారి వారి శాఖల ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఆయా శాఖల ప్రగతి పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఉచిత చలివేంద్రంను ఏర్పాటు చేసిన యం.రమణారెడ్డి



**ఆత్మకూరు ఏప్రిల్ 09, ప్రభాతవార్త :**
ఆత్మకూరు పట్టణం నందు గల శ్రీ విశ్వంభర ఆగ్రోఏజెన్సీస్ యజమాని అవినటువంటి యం.రమణారెడ్డి అధ్యక్షతన మైసీడ్స్ ప్రై.లి.కంపెనీ అధినేత చలపతిరావు గారి ఆధ్వర్యంలో ఉచిత చల్లని త్రాగునీరు చలివేంద్రమును ఏర్పాటు చేయడం జరిగినది.ఈ చలివేంద్రమును ఆత్మకూరు ప్రముక న్యాయవాది అయిన్నటువంటి అడిగా శ్రీధర్ గారి చేతులమీదగా చలివేంద్రమును ప్రారంభించడం జరిగినది.పట్టణ మరియు గ్రామీణా, ప్రా ంతాలనుండి వచ్చుప్రజలు,రైతులు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారుకొరారు.ఈ చలివేంద్రం వేసవికాలం పూర్తిఅయ్యేంత వరకు ప్రజలకు అందుభాటులో ఉంటుందని శ్రీ విశ్వంభర ఆగ్రోఏజెన్సీస్ యజమాని అవినటువంటి యం. రమణారెడ్డి తెలిపారు. .తదనంతరం అడిగా శ్రీధర్ గారికి పూలమాల వేసి యం.రమణారెడ్డి గారు సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో మైసీడ్స్ ప్రై.లి.కంపెనీ అధికారులు,డీలర్లు పాల్గొన్నారు.

# బ్రిడ్జి తిమ్మయ్యస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపి,ఎమ్మెల్యే



**బనగానపల్లె, ఏప్రిల్9, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని కైప గ్రామ శివార్లలో గల బ్రిడ్జి తిమ్మయ్యస్వామి వారికి కాపులపల్లె మహేష్ మొక్కు తీర్చుకునే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానంద రెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, కాటసాని రమాకాంత రెడ్డిలు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిలు మాట్లాడుతూ ఆనాదిగా గ్రామాల ప్రజలు గ్రామదేవుళ్లను, దేవతలను పూజించడం ఆనవా యితీగా వస్తుందని ఈ గ్రామ దేవుళ్లను పూజించడం వల్ల పాడిపంటలు సమృద్ధిగా పండి సుఖసంతోషాలతో ఉంటారని గ్రామ ప్రజల నమ్మకమన్నారు. బ్రిడ్జి తిమ్మయ్య స్వామి దర్శనానికి వచ్చిన భక్తుల కోసం రూ. 20లక్షలతో వ్యయంతో నూతన భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని అలాగే ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారని వారు తెలిపారు. గ్రామాల ప్రజలు అంత కలిసిమెలిసి బ్రిడ్జి తిమ్మయ్యస్వామి గుడిని అభివృద్ధి చేసుకోవాలని వారు సూచించారు. స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించడం మాకు సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు, పోలీస్ సిబ్బంది, కాపులపల్లె నాగేశ్వరరావు, కాపులపల్లె చిన్న పుల్లయ్య, కాపులపల్లె శ్రీను, కాపులపల్లె సుబ్బలక్ష్మిరెడ్డి, కైప లక్ష్మికాంతరెడ్డి, కైప ప్రతాప్‌యాదవ్, పోసాని శంకర్‌రెడ్డి, కాపులపల్లె నామా వెంకటకృష్ణయ్య, కాపులపల్లె శ్రీనివాసులు, బుగ్గారెడ్డి, బనగానపల్లె రవి, పండ్లాపురం శ్రీనివాసరెడ్డి, పలుకూరు జలజన్న, పాతపాడు బెడదల సత్యంరెడ్డి, కైప నారాయణరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు నంద్యాలలో టీడీపీ, బీజేపీ ఆధ్వర్యంలో వేర్వేరుగా నిరసనలు

**నంద్యాల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో వైఎస్సార్సీకి వ్యతిరేకంగా టీడీపీ, బీజేపీల ఆధ్వర్యంలో వేర్వేరుగా సోమవారం నిరసనలు వ్యక్తం చేయడానికి ప్రణాళికలు రూపొందించారు. టీడీపీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎన్ఎండీ. ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి విద్యుత్తు చార్జీల పెంపునకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నారా చంద్రబాబునాయుడు ఇచ్చినపిలుపు మేరకు పట్టణంలోని విశ్వనగర్‌కు ఎదురుగా ఉన్న విద్యుత్తు సబ్ స్టేషన్ ఎదుట భారీ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. తెదేపా సీనియరు నాయకులు, రాష్ట్ర జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు అందరు ఈకార్యక్రమానికి హాజరు కావాలని ఆదేశించారు. బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట కార్యకర్తలతో నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించిన వెంటనే అమలు చేయాలని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేక ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిపోతున్నారని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న జాబ్ క్యాలెండర్ నిరుపయోగం అయిందని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంముందు ధర్నా జరుగుతుందని మున్సిపల్ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు కార్యకర్తలతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి చైతన్యకుమార్ తెలిపారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలందరూ ఈకార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

# యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

**- డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి**



**బేతంచెర్ల, ఏప్రిల్9, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈనెల 13వ తేదిన ఉమ్మడి కర్నూలు జిల్లాలోని డోన్ నియోజకవర్గంలోకి చేరుకోవడం జరుగుతుందని ఘనస్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులందరూ అధిక సంఖ్యలో కదలిరావాలని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయం నందు టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరిల అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమ, దౌర్జన్య పాలన నుండి విముక్తి కల్పించేందుకు యువనేత నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర నియోజకవర్గంలోని డి రంగాపురంలో 13వ తేది ఉమ్మడి కర్నూలు జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. యువనేతకు ఘనస్వాగతం పలికేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులను, సానుభూతిపరులను తరలించుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డోన్ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, సలేంద్రం శ్రీనివాసులు, తిరుమలేష్ చౌదరి, ఉన్నం చంద్రశేఖర్, ఉన్నం సుధాకర్, రవీంద్రనాయక్, టైలర్ రాముడు, చింతకాలయ విజయ్‌కుమార్, ఎండూరి మహేష్, సెటిల్‌మెంట్ శెట్టి, మాధవ్, పలువురు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్కారిసేవగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్09, ప్రభాతవార్త**

లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్వఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు నిర్వహించారు.

## శేషవాహనం పై శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవస్వామి



**బేతంచెర్ల, ఏప్రిల్9, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి శేషవాహనం పై భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుండే స్వామిఅమ్మవార్లకు ఈవో మద్దిలేటి ఆధ్వర ్యంలో అర్చక బృందం ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. సాయంకాలం శోభయమానంగా అలంకరించిన శేషవాహనం పై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి భక్తులకు దర్శనమిస్తూ మంగళ వాయిద్యాల, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య పట్టణ పురవీధుల గుండా ఊరేగారు. భక్తులు స్వామిఅమ్మవార్లను చూసి తరించిపోయారు. ఆయా కార్యక్రమాలల్లో పట్టణ ప్రముఖులు సుజాతశర్మ, గణేష్‌కుమార్‌రెడ్డి, మారుతిశర్మ, నాగ మోహన్, గుండా జగన్, పుల్లారెడ్డి, పలువురు ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరిట లక్షల్లో టోకరా

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలను ఇప్పిస్తానని చెప్పి ఓ కానిస్టేబుల్ పలువురి నుండి లక్షలాది రూపాయలు వసూలుచేసిన సంఘటన నంద్యాలలో చోటుచేసుకుంది. బెంగుళూరులోని ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో తనకు తెలిసిన వ్యక్తి ఉన్నాడని మంచి ప్యాకేజీతో మీపిల్లలకు ఉద్యో గాలు ఇప్పిస్తానని నమ్మబలికాడు. తనతోపాటు పనిచేసే కానిస్టేబుల్ బంధువుల నుండి లక్షల్లో తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సంవత్సరాల కొద్ది ఉద్యోగాలు రాలేదు. డబ్బులు అడిగితే అదిగో ఉద్యోగం ఇదిగో వస్తుంది అంటూ బుడాయించుకుంటూ వచ్చాడు. తెలిసిన వ్యక్తే కదా డబ్బులు ఎక్కడికి పోవని బాధితులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయలేదని సమాచారం.

**అందరిని నమ్మించాడు... మోసం చేశాడు**

పట్టణంలో ఒకపోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఆమె కుమార్తెకు ఏడాదికి రూ.కోటికిపైగా ప్యాకేజీతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. దీంతో బంధువులు, మిత్రులు ఏ కోర్సు చేయించారని సదరు కానిస్టేబుల్‌ను అడిగారు. దీన్ని ఆసరాగా చేసుకుని అక్రమ సంపాదనకు పాల్పడ్డాడు. బెంగుళూరులో తనకు తెలిసిన సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఎన్నోఉన్నాయని ప్రజలను నమ్మించేవాడు. ఉద్యోగం వస్తుందన్న ఆశతో నిరుద్యోగులు లక్షల్లో డబ్బులు ఇచ్చి మోసపోయారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

# పైపులైను లీకేజి...

## : పునరుద్ధరణ పనుల వేగవంతం చేయాలని కమిషనర్ ఆదేశం

**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు అమృత్ పథకం కింద చేపట్టిన పైపులైనుకు నీటిని వదలగా శనివారం సాయంత్రం పైపులైను పగిలిపోవడంతో పునరుద్ధరణ పనులను వేగవంతం చేశారు. నంద్యాల పట్టణంలోని పెద్దచెరువు కట్ట, ఎస్‌బీఐ కాలనీలోని గోశాల, విద్యుత్తు కార్యాలయం, ప్రభుత్వాసుపత్రి వద్ద ప్రధాన పైపుకు లీకేజీ ఏర్పడింది. సమాచారం అందుకున్న మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి లీకేజీ ప్రాంతాలకు చేరుకుని పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని డీఈ శ్రీనివాసరెడ్డి, ఎన్‌సీసీ కంపెనీ సురేష్‌ను ఆదేశించారు. అలాగే బొమ్మలసత్రంలోని ఆర్టీఓ కార్యాలయం, ఈఎల్ఎస్ఆర్ వద్ద జరుగుతున్న పైపులైనుపనులను డీఈ శ్రీనివాసరెడ్డి, సురేష్‌తో కలిసి పరిశీలించి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.



# కాంగ్రెస్‌పార్టీకి రాష్ట్రంలో ఈ పరిస్థితులకు కారణం కిరణ్‌కుమార్‌రెడ్డే కదా..

**- కాంగ్రెస్ రాష్ట్ర పీసీసీ ప్రధానకార్యదర్శి**

**నంద్యాల విద్య, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీకి ఈ దుర్భర పరిస్థితికి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డే కారణమంటూ పార్టీలో అనేక పదవులు అనుభవించి కన్నతల్లి లాంటి కాంగ్రెస్‌పార్టీపై నిందలు వేయడం తగదని పీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డా. చింతల మోహన్‌రావు పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకోట్టు శ్రీనివాసులు, పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు దాసరి చింతలయ్య అధ్యక్షతన కార్యకర్తల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీలో పాలకులుగా వివిధ పదవులు అనుభవించిన వారు భాజపాలో పాలేరులుగా పని చేస్తున్నారన్నారు. 150సంవత్సరాల కాంగ్రెస్ బాగుపడాలంటే ఇటువంటి నాయకులు వాషౌట్ అయితేనే కాంగ్రెస్‌పార్టీకి మంచిదని యువ నాయకుడు రాహుల్ గాంధీ ఏనాడో చెప్పాడన్నారు. ఈ దేశానికి కాబోయే ప్రధానమంత్రి రాహుల్‌గాంధీ కన్యకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్రలో మీరు ఏమి కృషి చేశారో ప్రజలకు తెలుసన్నారు. కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు గ్రామస్థాయిలో బీజేపీని, టీడీపీని, వైసీపీని, జనసేన విధివిధానాలను



వ్యతిరేకిస్తున్నాయని మీరు భయపడి పారిపోయి బీజేపీ వంచన చేరడం సిగ్గుచేటన్నారు. మాజీ ముఖ్యమంత్రిగా, సీ ఎకరుగా కిరణ్‌కుమార్ రెడ్డి పదవులు అనుభవించి చివరిలో ఈవిధంగా చేయడం మంచి పద్ధతి కాదన్నారు. సీఎంగా చేయడమే కాంగ్రెస్ చేసిన మొదటి తప్పు అని ఇప్పుడు ప్రజలు భావిస్తున్నారన్నారు. మీరు పార్టీలో చేరినప్పటి నుండి తిరుపతి పార్లమెంటరీ బై ఎలక్షన్ జరిగినప్పుడు కాంగ్రెస్‌పార్టీకి మీరు చేసిన సేవలేంటో తెలియాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాగీష తీర్థుల మధ్యారాధన వేడుకలు



**మంత్రాలయం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** కర్ణాటకలోని నవబృందావనంలో వెలసిన శ్రీ వాగీష తీర్థుల మధ్యారాధన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా శ్రీ వాగీష తీర్థుల బృందావనానికి ప్రత్యేక పూజలు చేశారు. బృందావనాన్ని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మూలరాముల పూజ నిర్వహించి, మంగళ హారతులిచ్చారు. తరలి వచ్చిన భక్తులకు తప్త ముద్రధారణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పీఠాధిపతి భక్తులను ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.



# తిమ్మగురుడు జాతర ఉత్సవాల గోడ పత్రికలను విడుదల చేసిన కోట్ల

**గూడూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** గూడూరులో వెలసిన శ్రీతిమ్మగురుడు స్వామి జాతర ఉత్సవాల గోడ పత్రికలను ఆదివారం గూడూరు టీడీపీ శ్రేణులు జాతీయ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి సమక్షంలో విడుదల చేశారు. గత 20 ఏళ్లుగా గూడూరులో నిర్వహించే ఎద్దుల బండలాగు పోటీలను కోట్ల సారథ్యంలో జరుగుతున్నాయని ఈ ఏడాది కూడా ఈ నెల 17వ తేదిన నిర్వహించే రాష్ట్ర స్థాయి ఎద్దుల బండలాగు పోటీలను కోట్లచే ప్రారంభిస్తున్నామని కర్నూలు పార్లమెంట్ తెలుగుయువత కార్యదర్శి చరణ్‌కుమార్ తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వాటికి ప్రథమ స్థానం సాధించిన ఎద్దుల జతకు రూ. 50,000లు, రెండవ స్థానం సాధించిన వాటికి రూ. 40,000లు, మూడవ స్థానం సాధించిన వాటికి రూ. 20,000లు, నాల్గవ స్థానం సాధించిన వాటికి రూ. 10,000లు, ఐదవస్థానం సాధించిన వాటికి రూ. 5,000లను అందిస్తున్నామన్నారు. కోట్లను కలిసిన వారిలో గూడూరు టీడీపీ నాయకులు వడ్డే నాగేష్, అయ్యవారి నాయుడు, వి.బి. కిశోర్‌వర్మ, చెట్టుకింద నారాయణలు ఉన్నారు.



# పేదల పాలిట పెన్నిధి.. ఫాదర్ ఫెర్రర్..

**- ఘనంగా ఫెర్రర్ 103వ జయంతి వేడుకలు..**

**కోసిగి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

పేదల పాలిట పెన్నిధిగా నిలిచి అట్టడుగు వర్గాల నిరుపేదల అభ్యున్నతికి ఫాదర్ ఫెర్రర్ కృషి చేసాడని ఆర్డీటి ఏరియా టీమ్ టీడర్ కృష్ణయ్య అన్నారు.. ఆదివారం కోసిగి దళిత వాడలోని దుర్గనగర్‌లో ఫాదర్ ఫెర్రర్ 103వ జయంతి వేడుకలను నిరుపేదల మధ్య నిర్వహించారు.. ఈ సందర్భంగా ఏటిఎల్ కృష్ణయ్య మాట్లాడుతూ భారతదేశంలో పేదరికంలో మగ్గిపోతున్న నిరుపేదలను ఆదుకుని వారిని పైస్థాయిలోకి తీసుకురావాలని స్పెయిన్ దేశం నుండి పాదర్ విన్సంట్ ఫెర్రర్ అనంతపురం జిల్లాకు వచ్చి రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్(ఆర్డీటి) అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించడం జరిగిందన్నారు.. ఎక్కడైతే నిరుపేదల పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నారో అక్కడ నేనున్నాంటూ ఫాదర్ ఫెర్రర్ అభయం మిచ్చి నిరుపేదలను అన్నిరంగాల్లో ఆదుకోవడం జరిగిందన్నారు.. కాగా అనంతపురం జిల్లాలోనే కాక ఈ సంస్థ సేవలు కర్నూలు జిల్లాలో కూడా నిరుపేదలకు అందించాలని దృఢ సంకల్పంతో గత 2016 నుండి వీరి సేవలను కొనసాగించడం జరిగిందన్నారు.. ఈ ప్రాంతంలో కోసిగి, కౌతాళం, మంత్రాలయం మండలాల్లో ఈ సంస్థ సేవలను అందిస్తుందన్నారు.. ఉన్నత చదువులకు వెళ్లలేక సతమతమవుతున్న పేద విద్యార్థులను ఆదుకుని వారికి ఉన్నత చదువులను చెప్పించడం అనారోగ్య వారికి న్యూట్రిషన్ కార్యక్రమం ద్వారా 6 నెలలకు సరిపడ్డ సరుకులను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు.. కాగా ప్రతిపేద వాడు లబ్ధిపొందాలనే ఉద్దేశ్యంతో హుండీలను ఏర్పాటు చేసి వారు సంపాదించే దానిలో నుండి కొంత హుండిలో వేస్తే దాని ద్వారా నిరుపేదలకు ఇంకా మెరుగైన సేవలను అందించడం జరుగుతుందన్నారు.. ఇంతకు ముందు ఇంచిన హుండీలను ఫాదర్ ఫెర్రర్ జయంతి సందర్భంగా నిరుపేదలు అందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సీవో మారుతీరావు, రీజినల్ డైరెక్టర్ రామేశ్వరీ, ఆర్డీటి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..



# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే బీసీ



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్9, ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరుల కోసం వారి పర్యవేక్షణలో వంటకాలు జరిపించి బనగానపల్లె పట్టణంలో గల 27 మసీదులల్లో ఉపవాస దీక్షలు విరమించే సుమారు 8వేల మంది ముస్లిం సోదరులకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ హజరత్ సయ్యద్ అద్దాల్ హుస్సైని ఖాద్రీ సాహెబ్ గారికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఫాతేహాలు సమర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పట్టణంలోని జుమ్మ మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్షను విరమించి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును గత కొన్ని సంవత్సరాల నుండి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ విధంగా రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో కలిసి ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురాహానుద్దీన్, నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖాసీంబాబు, వార్డుమెంబర్లు టిప్‌టాప్ కలాం, వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్, ఎస్. ఖాదర్ బాషా(హెచ్‌ఎం), జహీర్‌లతోపాటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

**- లోకేష్ పాదయాత్రతో రాష్ట్రమంతట యువతలో చైతన్యం**

**- ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ బి వీరభద్రగౌడ్**



**ఆలూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ బి వీరభద్రగౌడ్ అన్నారు. ఆదివారం అనంతపురం జిల్లా సింగనమాల నియోజకవర్గం, గార్లదిన్నె మండలం లోని పాపానిపాలెం గ్రామంలో దిగ్విజయంగా కొనసాగుతున్న జాతీయ నాయకుడు నారా లోకేష్ పాదయాత్రలో ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వీరభద్రగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ వైకాపా పార్టీ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అడ్డగోలుగా పాలించారని ఆరోపించారు. అలాగే నియోజక వర్గంలో ప్రధాన సమస్యల గురించి లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. లోకేష్ బాబు పాదయాత్ర రాష్ట్రమంతట యువతలో చైతన్యం వచ్చిందన్నారు. నారా లోకేష్ యువగళం పేరుతో చేస్తున్న పాదయాత్రకు ప్రజలనుండి వస్తున్న విశేష స్పందన చూసి వైకాపా నాయకులకు దడపుడుతుందన్నారు. రానున్న 2024ఎన్నికల్లో తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రి అవ్వడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వీరభద్రగౌడ్ పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్‌కు శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈయనతో పాటు తెదేపా నాయకులు, కార్యకర్తలు తెలిపారు.

